క్లుప్తంగా

డిండిలో కేటీఆర్‌కు ఘన స్వాగతం


అభివాదం చేస్తున్న కేటీఆర్

డిండి: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జన గర్జన పేరుతో నిర్వహించిన సభకు హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో వెళ్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎస్ మండల కేంద్రంలో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పిసన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్‌రెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు వడ్త్య రమేష్ నాయక్, మండలాధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వరరావు, డిండి పట్టణ అధ్యక్షుడు గిరమోని శ్రీను, యూత్ మండలాధ్యక్షుడు గుర్రం సురేష్, బల్ముల తిర్పతయ్య, రషీదు, జయవర్ధన్, లక్ష్మయ్య, లింగమయ్య, నరేష్, ఉస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి నూతనంగా వైకుంఠ రథాన్ని గ్రామానికి అందించారు. దీంతో ఆదివారం పలువులు గ్రామస్తులు అనుముల శ్రీనివాస్‌రెడ్డిని శాలువా కప్పి సన్మాంచిచారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిలి శ్రీనివాస్, అవిరెండ్ల దానేలు, కుమ్మరి విజయ్, చిన్న పాండు, బైరం నర్సింహ, కుమ్మరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండలోని ఇండోర్ స్టేడియంలో ఈ నెల 27న జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా తైక్వాండో సెలక్షన్‌కు పట్టణానికి చెందిన అభ్యాస్ టెక్నో స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆ స్కూల్ చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి, డైరెక్టర్ వంగాల పుష్పలతలతో పాటు కోచ్ వారిని అభినందించారు.

గుర్రం జాషువాకు నివాళి


జాషువా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మందా సైదులురావు గౌతమ్, నాయకులు

హాలియా : అభ్యుదయ కవి గుర్రం జాషువా 130వ, స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ జయంతి వేడుకలను ఆదివారం మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కవి గుర్రం జాషువా, భగత్‌సింగ్ చిత్ర పటాలకు పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందా సైదులు రావు గౌతమ్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేమా మల్లికార్జున రావు, వెంకటేశ్వర్లు, సంకు సత్యనారాయణ, కొత్తంశెట్టి నారాయణ రావు, లక్ష్మి, నర్సయ్య, సీతారామయ్య, వడ్త్యా లక్కా, ఉన్నారు.

సాగర్‌లో పర్యాటకుల సందడి


సాగర్‌కు వచ్చిన పర్యాటకులు

నాగార్జునసాగర్ : ప్రపంచ పర్యాటక ప్రదేశమైన నాగార్జునసాగర్‌లో ఆదివారం పర్యాటకులతో సందడి నెలకొంది. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఉండటంతో 26 క్రస్ట్‌గేట్ల ద్వారా కృష్ణమ్మ పరుగులతో సుందర దృశ్యాలను వీక్షించడానికి పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చారు. బుద్ధవనం, కృష్ణాతీరం వెంట, అనుపు, ఎత్తిపోతల, నందికొండ తదితర ప్రాంతాలను సందర్శించారు.

పటిక, నల్లబెల్లం పట్టివేత

కొండమల్లేపల్లి: దేవరకొండ–డిండి రహదారిపై ఆదివారం దేవరకొండ ఎక్సైజ్ పోలీసులు ఆటోలో తరలిస్తున్న 800 కేజీల పటిక, 120 కేజీల నల్లబెల్లంను పట్టుకున్నారు. ఆటోతో పాటు పటిక, నల్లబెల్లం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్‌ఐ నరసింహ, వీరబాబు, నర్సింగరావు, సిబ్బంది బి. కృష్ణ, ఎస్. కృష్ణ, ఎం. కృష్ణ, అయూబ్, భాను, వేణుగోపాల్‌రెడ్డి, పృథ్వీభాస్కర్, సైదులు, రాము, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

హాలియా : దేవీశరన్నరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏడో రోజు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని వానరసేనా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి వద్ద మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించగా పట్టణంలోని సాగర్ రోడ్డులో కేఎస్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి వద్ద కుకుడాల చంద్రమౌళి జ్ఞాపకార్థం వారి కుమారుడు కుకుడాల సాయి ప్రకాష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మాధవరం మహేందర్, మాదవరం నరేందర్, హరి, వెంకట్‌రెడ్డి, వట్టికోటి కొండల్, తిరుమలనాయుడు, నాగేశ్వరరావు, మస్తాన్, నరసింహ్మ, సీకే యూత్ సభ్యులు ఉన్నారు.

త్రిపురారం : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం త్రిపురారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రం విద్యా నగర్ కాలనీలో దుర్గామాతాకు చీర, పసుపు, కుంకుమలలు సమర్పించారు. అలాగే మండలంలోని పెద్ద దేవులపల్లిలో లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దుర్గామాతా మండపం వద్ద ఆ గ్రామ ముస్లిం సోదరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భవానీ మాలధారులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని పలు వార్డుల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం చండిదేవిగా శ్రీకనకదుర్గ అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ప్రధానంగా గాంధీనగర్‌లో గల శ్రీకదుర్గ ఆలయం, ఎన్‌ఎస్‌పీ క్యాంపులో గల శాంతినగర్, ముత్తిరెడ్డికుంట, వినోభానగర్, రెడ్డికాలనీ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చండిదేవి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదే విధంగా సాయినగర్‌లో బొమ్మల కొలువులతో పాటు 108 రకాల ప్రసాదాలను సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఉత్సవ కమిటీ నిర్వహాకులు ప్రత్యేక చర్యలను చేపట్టారు.


మిర్యాలగూడ టౌన్ : సాయినగర్ కాలనీలో అమ్మవారికి పూజలు చేస్తున్న సిబ్బంది

నిడమనూరు : దేవి నవరాత్రుల సందర్భంగా మెయిన్‌రోడ్డులోని అమ్మవారి మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. పెద్దసంఖ్యలో దేవి అన్నప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం అమ్మవారిని మహాకాళిక దేవిగా అలంకరించారు. ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో పంతులు తుకారం, గౌరు పురుషోత్తం,సాయి, చౌదరి, కోటిరెడ్డి, సోమారపు శ్రీను తదితరులు ఉన్నారు.

చందంపేట : దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్దన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు.


హాలియా : అమ్మవారి మండపం వద్ద కుంకుమార్చన చేస్తున్న మహిళలు


వేములపల్లి : అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

వేములపల్లి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని మొల్కపట్నం గ్రామంలో గణేశ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద ఆదివారం భక్తులు చాముండేశ్వరి దేవిగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో కప్పి జానయ్య దంపతులు, కప్పి అంజయ్య దంపతులు, జెర్రిపోతుల వెంకన్న దంపతులు, బొమ్మగాని ఎల్లయ్య దంపతులు, వెంకన్న దంపతులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి



మిర్యాలగూడ అర్బన్ : రక్తదానం శిబిరంలో పాల్గొన్న ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ నాయకులు


అడవిదేవులపల్లి : భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


మిర్యాలగూడ : ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..


వేములపల్లి : భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఎస్టీ నుంచి లంబాడాలను తొలగిస్తే ఊరుకోం


సమావేశంలో పాల్గొన్న లంబాడీ సంఘం నాయకులు

మిర్యాలగూడ : ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలని కుట్రలు చేస్తే ఊరుకో అని మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ సెంటర్ కమిటీ మెంబర్ రవీంద్రకుమార్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 45 లక్షలమంది బంజారాలు ఉన్నారని, ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిచే సత్తా ఉందని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం పది శాతం రిజర్వేషన్ పొందామని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బాబురావు, వెంకట్‌రావులపై దేశద్రోహం కేసు నమోదు చేసి దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, ఇస్లావత్ రెడ్యానాయక్, నేత్యా, భాస్కర్, కిషన్, చంద్రు, నరేష్, వెంకటేష్, మురళీ, నగేష్‌కుమార్, రవిలు ఉన్నారు.

ఏఎస్‌ఓగా ఇస్లావత్ హనుమంతు



కొండమల్లేపల్లి : దేవరకొండ మండలంలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామానికి చెందిన ఇస్లావత్ బద్య, చిన్ని దంపతుల కుమారుడు ఇస్లావత్ హనుమంతు తాజాగా వెల్లడించిన గ్రూప్–2 ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సెక్రటేరియట్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఎస్టీ కేటగిరిలో 27వ ర్యాంక్ సాధించిన హనుమంతు తాజాగా ఏఎస్‌ఓ ఉద్యోగం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తుండగా గ్రామస్తులు అభినందిస్తున్నారు.

అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా పంచాయతీ కార్యదర్శి


బాలకృష్ణ

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని పేర్వాల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పీఏపల్లి మండలం అజ్మాపురం గ్రామానికి చెందిన గడిగ బాలకృష్ణ తాజాగా గ్రూప్–2 ఉద్యోగాల జాబితాలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపిక కావడం పై హర్షం వ్యక్తం చేశారు.

దేశం కోసం పనిచేసే సంస్థ ఆర్‌ఎస్‌ఎస్

మిర్యాలగూడ టౌన్ : దేశం కోసం స్వచ్ఛందంగా పనిచేసే ఏకైక సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ అని నల్లగొండ ఆ సంఘం విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ అన్నారు. ఆదివారం పట్టనంలోని హౌసింగ్‌బోర్డు విద్యానగర్‌లో జయరాజ్‌తో కలిసి ఆర్‌ఎస్‌ఎస్ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో దేశ భక్తిని పెంపొందించేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ దేశ భక్తితో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు తదితరులున్నారు.

వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం


వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

మిర్యాలగూడ : ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో పేదలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లావూడి తండా ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో పేదలకు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగ సంఘం నాయకులు లక్షల రూపాయలు ఖర్చు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయడం, వైద్య శిబిరం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన ఆరుగురు విద్యార్థులను అభినందించి సన్మానించారు. కాగా వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం అధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోట వరలక్ష్మీ, బాలోజీ, నర్సింహం, క్రాంతికుమార్, మోహన్, నాగేందర్, భూపతి, హరి, వెంకట్రాం, లావూడి శ్రీహరి, ప్రకాశ్, మోహన్, భోజ్యా, మోతిలాల్, జగన్, నాగేందర్, చీనా తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న సినీనటుడు కృష్ణసాయి, చిత్రంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు


త్రిపురారం : పెద్దదేవులపల్లిలో స్నేహితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

మిర్యాలగూడ అర్బన్: ప్రమాదవశాత్తు చేయి కోల్పోయిన బాధితుడి కుటుంబానికి సినీనటుడు కృష్ణసాయి తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. త్రిపురారం మండలం కామారెడ్డిగూడెంకు చెందిన రెమడాల నర్సింహ రోజువారి కూలీగా పనిచేస్తున్నాడు. కొన్ని నెలలక్రితం టేకుచెట్ల కొమ్మలను ఎలక్ట్రికల్ మిషన్‌తో చెట్టును కోస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్ తన చేయిపై పడి భుజం వరకు తెగిపడింది. నిరుపేద కుటుంబం పెద్ద నర్సింహ ఆర్థిక పరిస్థితిని చూసిన గ్రామ పెద్దలు కొంత ఆర్థిక సాయం అందజేసి వైద్యం చేయించారు. రెక్కాడితే గాని డొక్కాడని తన కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజు చలించిపోయి దాతల సహకారం కోరారు. దీంతో హైదరాబాద్‌కు చెందిన కృష్ణసాయి చారిటబుల్ ట్రస్టు తమ వంతు సాయం అందించేందుకు ముందుకు వచ్చింది. ట్రస్టు చైర్మన్, సినీనటుడు కృష్ణసాయి ఆదివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో నర్సింహ కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు. తమ అభ్యర్థన మేరకు సాయం అందించేందుకు ముందుకు వచ్చిన నటుడు కృష్ణసాయిని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అభినందించారు. బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం పెద్దవూరు ఎస్‌ఐ లు నరేష్, ప్రసాద్, కానిస్టేబుల్ శేఖర్, మాజీ సర్పంచ్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం అందజేత

త్రిపురారం : మండలంలోని పెద్దదేవుల పల్లి గ్రామానికి చెందిన షేక్ గౌస్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. దీంతో మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో పదో తరగతి చదువుకున్న తోటి మిత్రలు కలిసి పోగుచేసిన రూ. 31,500 పెద్దదేవులపల్లిలో షేక్ గౌస్ నివాసంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా తోటి స్నేహితులు షేక్ గౌస్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. మానవత్వంతో కలసి చదువుకున్న స్నేహితుడికి తోటి స్నేహితులు అందించిన సహాయాన్ని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో గుండెబోయిన నగేష్ యాదవ్, షేక్ యూసుఫ్ బాబా, ఖాసీం, గౌస్, అజ్మత్, మల్లె శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

కొండమల్లేపల్లి : పట్టణంలోని శ్రీ శారదా విద్యాలయం పాఠశాల 2013–14 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఆదివారం కొండమల్లేపల్లిలోని వీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వై.మాధవరెడ్డి, ఉపాధ్యాయులు ఆనందరెడ్డి, సత్యనారాయణ, ఇమ్రాన్, ఆంజనేయులు, కవిత, రజిత, లక్ష్మీ, పూర్వ విద్యార్థులు జగన్, హరీష్, సైదులు, రామాంజనేయులు, ప్రభు, ఆర్.నాగరాజు, ఏడుకొండలు, అనిత, మౌనిక, చందన, అనూష, గోవిందు, తార్‌సింగ్ పాల్గొన్నారు.

అమెరికాలో బతుకమ్మ వేడుకలు


జార్జియా రాష్ట్రం అట్లాంటా నగరంలో బతుకమ్మ ఆడుతున్న మిర్యాలగూడ వాసులు

మిర్యాలగూడ టౌన్: అమెరికాలోని జార్జియా రాష్ట్రం అంట్లాంటా నగరంలో మిర్యాలగూడకు చెందిన మహిళలు శనివారం రాత్రి బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మిర్యాలగూడకు చెందిన శింగిరికొండ మన్విత, రవళి, స్రవంతి, అనూష, లత, మౌనిక, హారిక, అక్షర, దివ్య, మాధురి, విద్య, సురేఖ, కాత్యాయని, కల్పన, ఇష్వాని తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

మిర్యాలగూడ : మిర్యాలగూడ మండలంలో. 26 గ్రామపంచాయతీల సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారయ్యాయి. సర్పంచ్‌ల వారీగా.. అన్నారం (బీసీ మహిళ), అవంతీపురం (బీసీ మహిళ), బాదలాపురం (బీసీ మహిళ), ధీరావత్‌తండా (బీసీ మహిళ), దొండవారిగూడెం (బీసీ జనరల్), గూడూరు (బీసీ జనరల్), జాలుబాయితండా (బీసీ జనరల్), జేత్యాతండా (బీసీ మహిళ), కాల్వపల్లి (బీసీ మహిళ), కొత్తగూడెం (బీసీ జనరల్), లక్ష్మీపురం (బీసీ జనరల్), రాయినిపాలెం (బీసీ జనరల్), సామ్యగానితండా (బీసీ జనరల్), శ్రీనివాస్‌నగర్ (బీసీ మహిళ), తుంగపాడు (బీసీ జనరల్), ఉట్లపల్లి (ఎస్సీ మహిళ), ఆలగడప (ఎస్సీ మహిళ), చిల్లాపురం (ఎస్సీ జనరల్), సుబ్బారెడ్డిగూడెం (ఎస్సీ జనరల్), తడకమళ్ల (ఎస్సీ మహిళ), తక్కెళ్లపాడు (ఎస్సీ జనరల్), వెంకటాద్రిపాలెం (ఎస్సీ మహిళ), భల్లునాయక్‌తండా (ఎస్టీ మహిళ), బొట్యానాయక్‌తండా (ఎస్టీ జనరల్), చింతపల్లి (ఎస్టీ జనరల్), హట్యాతండా (ఎస్టీ మహిళ), ఐలాపురం (ఎస్టీ జనరల్), జంకుతండా (ఎస్టీ మహిళ), జటావత్‌తండా (ఎస్టీ జనరల్), కాల్వపల్లితండా (ఎస్టీ మహిళ), కిష్టాపురం (ఎస్టీ జనరల్), కొత్తపేట (ఎస్టీ జనరల్), కుంటకిందితండా (ఎస్టీ మహిళ), కురియాతండా (ఎస్టీ మహిళ), లావుడితండా (ఎస్టీ జనరల్), సీత్యాతండా (ఎస్టీ మహిళ), వాటర్‌ట్యాంక్‌తండా (ఎస్టీ మహిళ), భాగ్యగోపసముద్రంతండా (జనరల్), దుబ్బతండా (జనరల్), ముల్కలకాల్వ (జనరల్ మహిళ), రుద్రారం (జనరల్ మహిళ), తక్కెళ్లపాడు తండా (జనరల్), టీక్యాతండా (జనరల్ మహిళ), యాద్గార్‌పల్లి (జనరల్)గా ఖరారయ్యాయి.

ఎంపీటీసీ వారీగా.. శ్రీనివాస్‌నగర్ (బీసీ మహిళ), ఐలాపురం (బీసీ మహిళ), తుంగపాడు (బీసీ జనరల్), రాయినిగూడెం (బీసీ జనరల్), తక్కెళ్లపాడు (బీసీ జనరల్), ఉట్లపల్లి (బీసీ మహిళ), యాద్గార్‌పల్లి (బీసీ మహిళ), బాదలాపురం (బీసీ జనరల్), వెంకటాద్రిపాలెం–2 (ఎస్సీ మహిళ), రుద్రారం (ఎస్సీ జనరల్), ఆలగడప (ఎస్సీ జనరల్), తడకమళ్ల (ఎస్సీ మహిళ), జప్తివీరప్పగూడెం (ఎస్టీ జనరల్), కొత్తగూడెం (ఎస్టీ జనరల్), గూడూరు (ఎస్టీ మహిళ), వెంకటాద్రిపాలెం (ఎస్టీ మహిళ), కాల్వపల్లి (ఎస్టీ మహిళ), వాటర్‌ట్యాంక్‌తండా (జనరల్ మహిళ), చింతపల్లి (జనరల్‌కు)కేటాయించారు.

మాడుగులపల్లిలో ఎంపీటీసీల వారీగా..

మాడుగులపల్లి : మండలంలో పది ఎంపీటీసీ స్థానాలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసింది. చెర్వుపల్లి (బీసీ జనరల్), పాములపాడు (బీసీ మహిళ), అభంగాపురం (బీసీ మహిళ), కుక్కడం (బీసీ జనరల్), మాడుగులపల్లి (ఎస్సీ జనరల్), ఆగామోత్కూర్ (ఎస్సీ మహిళ), తోపుచర్ల (ఎస్టీ జనరల్), బొమ్మకల్ (జనరల్), ధర్మాపురం (జనరల్ మహిళ), కన్నెకల్ (జనరల్)గా కేటాయించారు.

దేవరకొండ మండలంలో. .

దేవరకొండ : సర్పంచ్‌ల వారీగా.. భీమనపల్లి(ఎస్టీ జనరల్), తూర్పుపల్లి(బీసీ జనరల్), పద్మట్‌పల్లి(బీసీ మహిళ), అచ్చమ్మ కుంటతండా(ఎస్టీ జనరల్), అంబటోనిగూడెం(బీసీ మహిళ), బద్యానాయక్‌తండా(ఎస్టీ జనరల్), చింతబావి(జనరల్), దుబ్బతండా(బీసీ జనరల్), గన్యానాయక్‌తండా(ఎస్టీ మహిళ), గిరిజానగర్‌తండా(ఎస్టీ జనరల్), గొల్లపల్లి(ఎస్సీ మహిళ), గొట్టిముక్కల(బీసీ జనరల్), ఇద్దంపల్లి(ఎస్సీ జనరల్), జర్పులతండా (ఎస్టీ మహిళ), జటావత్‌తండా(ఎస్టీ జనరల్), జిల్లేపల్లి(ఎస్సీ మహిళ), కాచారం(ఎస్సీ జనరల్), కమలాపూర్(జనరల్ మహిళ), కర్నాటిపల్లి(ఎస్టీ జనరల్), కట్టకొమ్ముతండా(బీసీ మహిళ), కొమ్మేపల్లి(ఎస్టీ జనరల్), కొర్రతండా(ఎస్టీ మహిళ), మడమడక(జనరల్ మహిళ), మంగలోనిబావి(ఎస్టీ మహిళ), మర్రిచెట్టుతండా(ఎస్టీ మహిళ), ముదిగొండ(బీసీ మహిళ), మైనంపల్లి(బీసీ మహిళ), పాత్లావత్‌తండా(పి)(ఎస్టీ జనరల్), పాత్లావత్‌తండా(టి) (ఎస్టీ మహిళ), పెద్దతండా(ఎస్టీ జనరల్), రత్యాతండా (ఎస్టీ మహిళ), సపావత్‌తండా(ఎస్టీ జనరరల్), శక్రుతండా(ఎస్టీ జనరల్), శేరిపల్లి(ఎస్టీ మహిళ), సూర్యతండా(ఎస్టీ మహిళ), తాటికోల్ (జనరల్), తెలుగుపల్లి(ఎస్సీ జనరల్), వడ్త్యతండా(ఎస్టీ జనరల్), వైదోనివంపు(బీసీ జనరల్), వెంకట్ తండా (బీసీ జనరల్), ఎల్లారెడ్డిబావి(బీసీ జనరల్)గా కేటాయించారు.

ఎంపీటీసీ స్థానాల వారీగా.. . ఇద్దంపల్లి(బీసీ జనరల్), గొట్టిముక్కల(బీసీ మహిళ), ముదిగొండ(ఎస్టీ మహిళ), శేరిపల్లి(జనరల్), కర్నాటిపల్లి(జనరల్ మహిళ), తూర్పుపల్లి(ఎస్టీ జనరల్), పద్మట్‌పల్లి(ఎస్టీ మహిళ), తాటికోల్(బీసీ మహిళ), కొండభీమనపల్లి(ఎస్టీ జనరల్), తెలుగుపల్లి(ఎస్టీ జనరల్), మైనంపల్లి(బీసీ జనరల్)గా కేటాయించారు.

కొండ మల్లేపల్లి మండలంలో..

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లిలో 9 ఎంపీటీసీ స్థానాలకు, ఒక జెడ్పీటీసీ స్థానానికి 27 గ్రామపంచాయతీ సర్పంచుల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. సర్పంచ్‌ల వారీగా ఎస్టీ మహిళ స్థానాలు వరుసగా కొల్‌ముంతలపహాడ్, అంగోతుతండా, దేవరోనితండా, గన్యనాయక్‌తండా, కొర్రతండా, రాముని గుండ్లతండా, వడ్త్యతండా, ఎస్టీ జనరల్ స్థానాలు వరుసగా.. జానిగానితండా, దంజిలాల్ తండా, గౌరికుంటతండా, గుడితండా, గుర్రపుతండా, కేశ్యతండా, రమావత్‌తండా, చెన్నారం, ఎస్సీ జనరల్ స్థానాలు వరుసగా చెన్నంనేనిపల్లి, దోనియాల, గుమ్మడవెల్లి ఎస్సీ మహిళా రిజర్వేషన్ కేటాయించారు. బీసీ జనరల్ స్థానాలు వరుసగా ఫకీర్‌పురం, చింతకుంట్ల, పెండ్లిపాకల, బీసీ మహిళా స్థానాలు చిన్నఅడిశర్లపల్లి, గాజీనగర్, కొండమల్లేపల్లి, జనరల్ స్థానాలు కొత్తబావి, చింతచెట్టుతండా, వర్ధనామి గూడెం జనరల్ మహిళగా కేటాయించారు.

ఎంపీటీసీల వారీగా.. గుమ్మడవెల్లి, (ఎస్టీమహిళ), చింతకుంట్ల (ఎస్టీ మహిళ), చిన్నడిశర్లపల్లి (ఎస్టీ జనరల్), కొండమల్లేపల్లి–1 (బీసీ మహిళ), కొండమల్లేపల్లి–2 ఎస్టీ (జనరల్), కొల్‌ముంతలపహాడ్ (బీసీ జనరల్), పెండ్లిపాకల (బీసీ జనరల్), గాజీనగర్ (జనరల్ మహిళ), చెన్నారం (జనరల్)గా కేటాయించారు.

డిండి మండలంలో..

డిండి : సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. బురాన్‌పూర్ తండా ఎస్టీ(ఉమెన్), హజ్యతండా (ఎస్టీజనరల్), జాల్‌తండా (ఎస్టీ ఉమెన్), కాటికబండతండా (ఎస్టీఉమన్), నగారాదుబ్బతండా (ఎస్టీఉమెన్), పడమటితండా (ఎస్టీఉమెన్), రత్నతండా (ఎస్టీఉమెన్), ధాక్యాతండా (ఎస్టీజనరల్), కాల్యతండా (ఎస్టీజనరల్), కొత్తతండా (ఎస్టీజనరల్), కుందేలుబాయితండా (ఎస్టీ జనరల్), శక్రుతండా (ఎస్టీజనరల్), ప్రతాప్‌నగర్ (ఎస్టీఉమెన్), సింగరాజుపల్లి (ఎస్టీఉమెన్), బ్రాహ్మణపల్లి (ఎస్టీజనరల్), గదరాల్‌తండా (ఎస్టీ జనరల్), రహమంతాపూర్ (ఎస్సీఉమెన్), టి.గౌరారం (ఎస్సీ ఉమెన్), బొగ్గులదొన (ఎస్సీ జనరల్), చెర్కుపల్లి (ఎస్సీ జనరల్), (గోనబోయనపల్లి (ఎస్సీ ఉమన్), కామేపల్లి (ఎస్సీజనరల్), కందుకూర్ (ఎస్సీ జనరల్), బొల్లనపల్లి (బీసీ జనరల్), దాసరినెమలిపూర్ (బీసీఉమెన్), ఖానాపూర్ (బీసీ ఉమెన్), నిజాంనగర్ (బీసీ ఉమెన్), పెద్దతండా (బీసీ ఉమెన్), వావిల్‌కోల్ (బీసీఉమెన్), దేవత్‌పల్లితండా (బీసీ జనరల్), గోనకొల్ (బీసీ జనరల్), శాంతిగుడెం (బీసీ జనరల్), తవక్లాపూర్ (బీసీజనరల్), ఎర్రగుంటపల్లి (బీసీ జనరల్), వీరబోయనపల్లి (జనరల్ ఉమెన్), ఎర్రారం (జనరల్‌ఉమెన్), జేత్యతండా (జనరల్), శేషాయికుంట (జనరల్), డిండి(గుండ్లపల్లి) (జనరల్) ఖరారయ్యాయి.

13 ఎంపీటీసీ స్థానాల వారీగా.. పడమటితండా (జనరల్), గోనబోయనపల్లి (బీసీజనరల్), బొల్లనపల్లి (జనరల్ ఉమెన్), చెర్కుపల్లి (బీసీజనరల్), కందుకూర్ (ఎస్సీఉమెన్), తవక్లాపూర్ (ఎస్టీ ఉమెన్), టి.గౌరారం (బీసీ జనరల్), కామేపల్లి (ఎస్టీ జనరల్), వావిల్‌కొల్ (ఎస్సీజనరల్), ,రహమంతాపూర్ (ఎస్టీ ఉమెన్), వీరబోయనపల్లి (బీసీఉమెన్), డిండి 1 ఎస్టీ(జనరల్), డిండి 2 (బీసీఉమెన్) రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

పెద్దఅడిశర్లపల్లి : గ్రామ పంచాయతీ రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. అక్కంపల్లి (ఎస్సీ జనరల్), అంగడిపేట ఎక్స్ రోడ్ (ఎస్టీ జనరల్), అజ్మాపురం (బీసీ జనరల్), బాలాజీనగర్ (ఎస్టీ జనరల్), చింతల్ తండా (ఎస్టీ మహిళ), దుగ్యాల (ఎస్సీ జనరల్), గడ్డమీదితండా (ఎస్టీ మహిళ), మదారిగూడెం(బీసీ మహిళ), మల్లాపురం (ఎస్సీ మహిళ), మేడారం (బీసీ జనరల్), మునావత్‌తండా (ఎస్టీ జనరల్), నక్కలపెంట తండా (జనరల్ మహిళ), నంభాపురం (జనరల్ మహిళ), పడమటితండా (ఎస్టీ జనరల్), పెద్దఅడిశర్లపల్లి (జనరల్), పెద్దగుమ్మడం (బీసీ జనరల్), పెద్దగట్టుతండా (బీసీ మహిళ), పిల్లిగుంటతండా (ఎస్టీ మహిళ), పోతిరెడ్డిపల్లి (బీసీ మహిళ), పుట్టంగండి (ఎస్టీ జనరల్), రాంపురం (ఎస్టీ మహిళ), రంగారెడ్డిగూడెం (బీసీ మహిళ), తిరుమలగిరి (జనరల్), వద్దిపట్ల (బీసీ జనరల్), ఎర్రగుంటతండా (ఎస్టీ జనరల్) గా కేటాయించారు.

ఎంపీటీసీ స్థానాల వారీగా.. అక్కంపల్లి (ఎస్సీ జనరల్), అంగడిపేట ఎక్స్ రోడ్ (ఎస్టీజనరల్), అజ్మాపురం (ఎస్టీ జనరల్), బాలాజీనగర్ (బీసీ మహిళ), దుగ్యాల (ఎస్టీ మహిళ), మేడారం (జనరల్), పీఏపల్లి (ఎస్టీ మహిళ), పెద్దగట్టుతండా (బీసీ మహిళ), పెద్దగుమ్మడం (బీసీ జనరల్), వద్దిపట్ల (బీసీ జనరల్)గా కేటాయించారు.

చందంపేట : చందంపేట మండలానికి సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. సర్పంచ్‌ల వారీగా రిజర్వేషన్లు ఇలా.. అచ్చంపేటపట్టి(ఎస్టీ మహిళ), బండమీదితండా (ఎస్టీ మహిళ), బొల్లారంపట్టి (ఎస్టీ జనరల్), బుడ్డోనితండా (ఎస్టీ జనరల్), బిల్డింగ్‌తండా (ఎస్టీ జనరల్), చందంపేట (బీసీ జనరల్), చిత్రియాల (ఎస్సీ మహిళ), గాగిల్లాపురం (ఎస్సీ జనరల్), గన్నెర్లపల్లి (ఎస్టీ మహిళ), గుంటిపల్లి (బీసీ మహిళ), గువ్వలగుట్ట (ఎస్టీ మహిళ), హంక్యతండా (బీసీ జనరల్), కంబాలపల్లి (జనరల్), కాట్రావత్‌తండా (ఎస్టీ జనరల్), కోరుట్ల (బీసీ మహిళ), మానావత్‌తండా(ఎస్టీ మహిళ), మోత్యతండా (ఎస్టీ మహిళ), ముడుదండ్ల (ఎస్టీ జనరల్), ముర్పునూతల (బీసీ జనరల్), నల్లచెలమూల(బీసీమహిళ), పాత కంబాలపల్లి (ఎస్టీ మహిళ), పాత తెల్దేవర్‌పల్లి (ఎస్సీ మహిళ), పెద్దమూల (ఎస్టీ జనరల్), పాగిళ్ల (ఎస్టీ జనరల్), పోలేపల్లి (బీసీ మహిళ), పోల్యానాయక్‌తండా (ఎస్టీ జనరల్), రేకులగడ్డ (బీసీ జనరల్), తెల్దేవర్‌పల్లి (ఎస్టీ జనరల్), యల్మలమంద (జనరల్), యాపలపాయ తండా (జనరల్)గా కేటాయించారు.

ఎంపీటీసీల వారీగా.. చందంపేట (ఎస్టీ మహిళ), చిత్రియాల (ఎస్టీ మహిళ), గాగిల్లాపురం (ఎస్టీ జనరల్), కంబాలపల్లి (బీసీ జనరల్), ముడుదండ్ల (బీసీ జనరల్), పాతకంబాలపల్లి (జనరల్), పోలేపల్లి (ఎస్టీ జనరల్), తెల్దేవర్‌పల్లి (బీసీ జనరల్), యల్మలమంద (జనరల్) రిజర్వేషన్లు ఖరారైనట్లు తెలిపారు.